# సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లోకి సాంకేతిక విలీనము

## ఖాతాదారులకు అవగాహన సమాచారం

## (15.09.2025 నుండి అమలులోకి)

# 1. UNIFIED PAYMENT INTERFACE (UPI )

సందేహాలు - సమాధానాలు

**1. నేను UPI యాప్‌లో సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌ను ఎంచుకున్నాను, కానీ దాని ఖాతా కనుగొనబడడం లేదు. కారణం ఏమిటి?**

డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (DFS) మార్గదర్శకాల ప్రకారం, సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌ను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లోకి విలీనం చేయబడింది.

UPI రిజిస్ట్రేషన్‌ను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌ను ఎంచుకుని చేయాలి.

రిజిస్ట్రేషన్‌ను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌కు సంబంధించిన కొత్త ఖాతా నంబర్ మరియు నమోదైన మొబైల్ నంబర్‌తో చేయాలి.

**2. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో ఖాతా నంబర్ కోసం UPI రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏమిటి?**

UPI సేవల కోసం రిజిస్టర్ చేసుకోవడానికి:

- మీ బ్యాంక్‌లో నమోదైన మొబైల్ నంబర్ ను నిర్ధారించుకుని UPI రిజిస్ట్రేషన్ ప్రారంభించండి
- మీరు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ డెబిట్ కార్డ్ లేదా మీ ఆధార్ ద్వారా UPIలో నమోదు చేయవచ్చు. మీరు eSGB యొక్క డెబిట్ కార్డ్ కలిగి ఉంటే, మీ డెబిట్ కార్డు UPI నమోదు ప్రక్రియ కోసం పనిచేస్తుంది.
  - కస్టమర్ UPI యాప్‌లో "ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్"ను ఎంచుకుని బ్యాంక్ ఖాతాను జోడించాలి.
  - బ్యాంక్ ఎంపిక చేసిన తర్వాత, నమోదైన మొబైల్ నంబర్ ధ్రువీకరణ చేసిన తర్వాత, UPI యాప్ కొత్త ఖాతా నంబర్‌లో చివరి 4 అంకెలను కనపడుతుంది. కస్టమర్ ఆ ఖాతా(ల)ను ఎంచుకోవచ్చును.

**3. బ్యాంక్ విలీనం తర్వాత నా పాత డెబిట్ కార్డ్‌ను UPI PIN సెట్ చేయడానికి ఉపయోగించవచ్చా?**

అవును, మీకు eSGB డెబిట్ కార్డ్ ఉంటే, దానిని UPI రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఉపయోగించవచ్చు.

**4. బ్యాంక్ రీ-రిజిస్ట్రేషన్ తర్వాత నా UPI PIN మార్చాలా?**

అవును, రీ-రిజిస్ట్రేషన్ తర్వాత, మీరు కొత్త PINను రీసెట్ చేయాలని లేదా సెట్ చేయాలని కోరవచ్చు.

- మీరు క్రింద చెప్పినట్లుగా పిన్ నంబర్‌ను "4 అంకెలు"గా సెట్ చేయవచ్చు.

డెబిట్ కార్డ్ ద్వారా:

- మీ డెబిట్ కార్డ్ యాక్టివ్‌గా ఉందని నిర్ధారించుకోండి. మీ కార్డ్ నంబర్ చివరి 6 అంకెలు మరియు గడువు తేదీని నమోదు చేయండి. OTP ధ్రువీకరణ తర్వాత, UPI రిజిస్ట్రేషన్ విజయవంతమవుతుంది . ఆ తర్వాత మీరు ఎటువంటి ఇబ్బంది లేకుండా నగదు పంపవచ్చు లేదా స్వీకరించవచ్చు.

ఆధార్ ద్వారా:

- మీ APGB ఖాతాకు లింక్ చేయబడిన మొబైల్ నంబర్ మీ ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌తో సమానంగా ఉందని మరియు మీ ఖాతా బ్యాంక్‌లో ఆధార్‌కు లింక్ అయ్యి ఉండాలి అని నిర్ధారించుకోండి.
- మీ ఆధార్ నంబర్ మొదట 6 అంకెలను నమోదు చేయండి. మీ వివరాలు UIDAI ఆధార్ OTP ద్వారా ధ్రువీకరించబడతాయి, UPI రిజిస్ట్రేషన్ విజయవంతమవుతుంది. ఆ తర్వాత మీరు ఎటువంటి ఇబ్బంది లేకుండా నగదు పంపవచ్చు లేదా స్వీకరించవచ్చు.
- UPI సేవలకు సమర్థవంతంగా పనిచేయడానికి మీ హోమ్ బ్రాంచ్‌లో మీ ఆధార్ e-KYC ప్రక్రియ పూర్తి చేయబడిందని నిర్ధారించుకోండి.

**5. బ్యాంక్ విలీనం తర్వాత UPI కోసం రీ-రిజిస్ట్రేషన్ చేయడానికి శాఖను సందర్శించాలా?**

అవసరం లేదు. మీరు BHIM, PhonePe, BharatPe మొదలైన ఏ UPI యాప్ ద్వారా అయినా UPI రిజిస్ట్రేషన్ చేయవచ్చు.

**6. UPI యాప్‌లోని లింక్డ్ అకౌంట్స్ విభాగంలో, బ్యాంక్ పేరు మారిన తర్వాత నేను పాత UPI లింక్ చేసిన ఖాతాను తొలగించి కొత్తదాన్ని లింక్ చేయాలా?**

కొన్ని UPI యాప్‌లు ఆటోమాటిగ్గా లింక్ చేయబడిన బ్యాంక్ పేరును అప్‌డేట్ చేస్తాయి.

- లేకపోతే, మీరు క్రింద చూపిన విధంగా చేయాలి:

i) UPI నుండి పాత లింక్ చేయబడిన ఖాతాను తొలగించండి.

ii) అప్‌డేట్ చేయబడిన బ్యాంక్ పేరుతో ఖాతాను మళ్లీ జోడించి ధ్రువీకరించండి.

**7.రీ-రిజిస్ట్రేషన్ తర్వాత నా పాత UPI లావాదేవీల వివరాలు అందుబాటులో ఉంటాయా?**

- అవును, ప్రధాన UPI యాప్‌ల చరిత్ర విభాగంలో అందుబాటులో ఉంది.
- యాప్‌లు తిరిగి ఇన్‌స్టాల్ చేసినప్పుడు/మొబైల్ మార్చినప్పుడు పాత UPI లావాదేవీలు కనిపించదు.

**8. విలీనం తర్వాత, నేను UPIలో బహుళ బ్యాంక్ ఖాతాలను (ఒకే లేదా వేర్వేరు బ్యాంకుల నుండి) లింక్ చేసి నిర్వహించవచ్చా మరియు నేను సరైనదాన్ని ఎలా ఎంచుకోవాలి?**

అవును. UPI ఒకే యాప్‌లో వేర్వేరు బ్యాంక్ ఖాతాలను లింక్ చేయడానికి అనుమతిస్తుంది,

కానీ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో,

- మీరు ఒకే కస్టమర్ వివరాల (కస్టమర్ ఐడి) కింద ఒకటి లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్ ఖాతాలను కలిగి ఉంటే:
  - UPI పని చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌ను ఎంచుకుని ఖాతాలను మళ్లీ లింక్ చేయండి.
- మీకు విభిన్న కస్టమర్ వివరాల(CIF) కింద బహుళ బ్యాంక్ ఖాతాలు ఉంటే:
  - లేదు, UPI బహుళ ఖాతాలు లేదా బహుళ మొబైల్ నంబర్‌లకు పని చేయదు.

**9. తిరిగి నమోదు చేసుకున్న తర్వాత, UPI యాప్‌లో లావాదేవీలకు ఏవైనా పరిమితులు ఉన్నాయా?**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో ఇది కొత్త రిజిస్ట్రేషన్ కాబట్టి, భద్రతా కారణాల వల్ల 24 గంటల కూలింగ్ పీరియడ్, "ఆండ్రాయిడ్" వినియోగదారులకు మరియు 72 గంటలు iOS వినియోగదారులకు ఉంటుంది. కూలింగ్ పీరియడ్ సమయంలో, గరిష్టంగా ₹5,000/తో ఒకే లావాదేవీని చేయవచ్చు.

కూలింగ్ పీరియడ్ తర్వాత,

- ప్రతి లావాదేవీ కోసం పరిమితి ₹50,000/- మరియు
- ప్రతి రోజు పరిమితి ₹1,00,000/-.

**10. విలీనం తర్వాత నేను వివిధ మొబైల్ ప్లాట్‌ఫారమ్‌లలో (iOS, Android) UPIని మళ్ళీ నమోదు చేసుకోకుండా ఉపయోగించవచ్చా?**

మీరు ఏ ప్లాట్‌ఫామ్‌లోనైనా UPIని ఉపయోగించవచ్చు, కానీ ప్రతి యాప్ ఇన్‌స్టాలేషన్‌కు కొత్త APGB ఖాతాతో కొత్తగా నమోదు చేసుకోవాలి.

**11.ఒక సప్తగిరి గ్రామీణ బ్యాంక్ (SGB) కస్టమర్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (APGB) ద్వారా రీ-రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు, మరియు మరొక eSGB కస్టమర్ రీ-రిజిస్ట్రేషన్ చేయలేదు. రీ-రిజిస్ట్రేడ్ వినియోగదారు నాన్-రిజిస్ట్రేడ్ వినియోగదారుకు డబ్బు పంపగలడా, మరియు నిధులు స్వీకరించబడతాయా?**

- అవును, రీ-రిజిస్ట్రేడ్ వినియోగదారు నగదును పంపవచ్చు. అయినప్పటికీ, నిధుల స్వీకరణ నాన్-రిజిస్ట్రేడ్ కస్టమర్ యొక్క UPI యాప్‌లో సెట్ చేయబడిన ప్రాథమిక ఖాతా మీద ఆధారపడి ఉంటుంది.

- ఒకవేళ నాన్-రిజిస్ట్రేడ్ కస్టమర్ యొక్క ప్రాథమిక UPI ఖాతా eSGBలో ఉంటే, నిధులు స్వీకరించబడవు.
- ఒకవేళ ప్రాథమిక UPI ఖాతా ఏదైనా ఇతర బ్యాంక్‌లో ఉంటే, నిధులు స్వీకరించబడతాయి.

కావున, ఒక కస్టమర్ యొక్క ప్రాథమిక ఖాతా సప్తగిరి గ్రామీణ బ్యాంక్ లో ఉంటే, పంపినవారు మరియు స్వీకరించేవారు ఇద్దరూ APGB బ్యాంక్ కింద రీ-రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, లేనిపక్షంలో లావాదేవీలు విజయవంతం కావు.

**12.ఎవరైనా నా పాత UPI IDకు చెల్లింపు పంపితే ఏం జరుగుతుంది? ట్రాన్సిషన్ సమయంలో నేను డబ్బు కోల్పోతానా?**

- పాత లేదా యాక్టివ్ కాని UPI IDకి పంపిన చెల్లింపులు జరగకపోవచ్చు మరియు విఫలం కావచ్చు. నిధులు పంపినవారి ఖాతాకు తిరిగి ఇవ్వబడతాయి. సందేహాలు ఉన్నచో, మీరు బ్యాంక్ బ్రాంచ్‌ను సంప్రదించవచ్చు లేదా పరిష్కారం కోసం ఇ-ఫిర్యాదులను దాఖలు చేయవచ్చు.
- సమస్యలను నివారించడానికి, మీ UPI వివరాలను అవసరమైన ప్రతిచోటా అప్‌డేట్ చేయండి మరియు మీ ఖాతా కార్యకలాపాలను ట్రాక్ చేయండి.

**13.UPI రిజిస్ట్రేషన్ సమయంలో నేను పాత బ్యాంక్ పేరును ఎంచుకున్నట్లయితే ఏం చేయాలి?**

- తక్షణం ఎటువంటి ప్రభావం ఉండదు.
- అయినప్పటికీ, UPI యాప్ నుండి పాత లింక్ చేయబడిన ఖాతాను తొలగించి, నవీకరించబడిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ పేరుతో మళ్లీ నమోదు చేసుకోవచ్చును.
- మీ మొబైల్ నంబర్ సరియైన బ్యాంక్‌లో సరిగ్గా నమోదై ఉందో లేదో ధృవీకరించండి.

**14.UPI రీ-రిజిస్ట్రేషన్ కోసం నాకు OTP లేదా SMS అందడం లేదు. దానికి కారణం ఏమిటి?**

- దయచేసి కింది అంశాలను పరిశీలించండి:
- మీ SIM యాక్టివ్‌గా ఉందా మరియు సరైన SIM స్లాట్‌లో ఉంచబడిందా లేదా?
  - SMS పంపడానికి లేదా స్వీకరించడానికి తగినంత మొబైల్ బ్యాలెన్స్ ఉందా?
  - బ్యాంక్ మీ మొబైల్ నంబర్‌ను సరిగ్గా లింక్ చేసిందా?

  UPI యాప్‌లో నవీకరించబడిన బ్యాంక్ పేరు (ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్)ను ఎంచుకోవాలి.
- ఏవైనా వివరణల కోసం, దయచేసి మీ హోమ్ బ్రాంచ్‌ను సంప్రదించండి.

**15. నా నెలవారీ UPI కలెక్షన్‌లు (జీతం, అద్దె మొదలైనవి) ప్రభావితమవుతాయా?**

- మీ UPI ID లేదా బ్యాంక్ మ్యాపింగ్ మారినట్లయితే, నవీకరించబడిన UPI IDను చెల్లింపుదారులతో పంచుకోవాలి.
- సరిగ్గా మార్చబడకపోతే, పాత UPI IDలు పనిచేయడం ఆగిపోవచ్చు.

**16. తిరిగి నమోదు చేసుకున్న తర్వాత కూడా నా UPI చెల్లింపులు ఎందుకు విఫలమవుతున్నాయి?**

- కింది అంశాలను తనిఖీ చేయండి:
  - మీ ఇంటర్నెట్ కనెక్షన్ స్థిరంగా ఉందా?
  - మీ UPI యాప్ ఇటీవలి వెర్షన్‌కు అప్‌డేట్ అయ్యిందా?
  - మీరు రోజువారీ లేదా వారపు లావాదేవీ పరిమితులను అధిగమించలేదా?
  - గ్రహీత కూడా UPIతో నమోదు చేసుకుని, నిధులను స్వీకరించగలడా?

17. **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కోసం ఉపయోగించాల్సిన IFSCode(లు) ఏమిటి?**

- నగదు పొందడం కోసం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ యొక్క IFSCode “UBIN0CG7999.”

# 2. IMMEDIATE PAYMENT SYSTEM (IMPS)

<u>సందేహాలు - సమాధానాలు</u>

**1. నేను కొత్త బ్యాంక్‌లో IMPS సేవలను కొనసాగించవచ్చా?**

- అవును. మీరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నుండి సమర్థవంతమైన IMPS సేవలను ఉపయోగించవచ్చు.

**2. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కోసం ఉపయోగించాల్సిన IFSCode(లు) ఏమిటి?**

- IMPS ద్వారా నగదు పొందడం కోసం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ యొక్క IFSCode UBIN0CG7999 ఉపయోగించండి.

**3. ఎవరైనా నా పాత SGB IFSCకు డబ్బు పంపితే ఏం జరుగుతుంది?**

- గతంలో ఉన్న SGB IFSCను ఉపయోగించి జరిగే లావాదేవీలను బ్యాంక్ పరిమిత సమయం వరకు ప్రాసెస్ చేస్తుంది.
- అయినప్పటికీ, చెల్లింపుదారులకు లేదా రెమిటర్లకు మీ ఖాతాకు IMPS క్రెడిట్‌లను కొత్త IFSC కోడ్‌ను ఉపయోగించి ప్రారంభించమని తెలియజేయాలని సలహా ఇవ్వబడుతుంది.

4. **ఎవరైనా నా పాత SGB ఖాతా నంబర్‌కు నగదు పంపితే ఏం జరుగుతుంది?**

- గతంలో ఉన్న **SGB** ఖాతా నంబర్‌ను ఉపయోగించి జరిగే లావాదేవీలను బ్యాంక్ పరిమిత సమయం వరకు ప్రాసెస్ చేస్తుంది.
- అయినప్పటికీ, చెల్లింపుదారులకు లేదా రెమిటర్లకు మీ కొత్త ఖాతా నంబర్‌కు **IMPS** క్రెడిట్‌లను ప్రారంభించమని తెలియజేయాలని సలహా ఇవ్వబడుతుంది.

5. **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో IMPS ద్వారా నా నగదును ఎలా బదిలీ చేయాలి?**

- మీరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో IMPS ద్వారా నిధులను ఈ క్రింది విధంగా బదిలీ చేయవచ్చు:

**a. మొబైల్ బ్యాంకింగ్**

- **Playstore నుండి "APGB Money" మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేయండి.**
- **మీ కొత్త/పాత CIF నంబర్ మరియు డెబిట్ కార్డ్ (లేదా) బ్రాంచ్ టోకెన్‌తో అప్లికేషన్‌లో తిరిగి నమోదు చేసుకోండి.**
- **IMPS సౌకర్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించండి.**

**b. ఇంటర్నెట్ బ్యాంకింగ్**

- **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ పేజీ (https://netbanking.apgb.bank.in) ని సందర్శించండి.**
- **మీ కొత్త/పాత CIF నంబర్ మరియు డెబిట్ కార్డ్ (లేదా) బ్రాంచ్ టోకెన్‌తో ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో తిరిగి నమోదు చేసుకోండి.**
- **IMPS సౌకర్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించండి.**

**c. బ్రాంచ్**

- **e-SGB పేరుతో ఉన్న మీ హోమ్ బ్రాంచ్‌ను (ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌గా పిలుస్తారు) సందర్శించి, IMPS ద్వారా నిధులను బదిలీ చేయండి.**

# 3. NATIONAL AUTOMATED CLEARING HOUSE (NACH)

# ECS Mandates, Aadhaar Payments, NACH Credit/Debits

సందేహాలు - సమాధానాలు

**1. నా కొత్త ఖాతాలో LPG సబ్సిడీ/ఆధార్ ఆధారిత క్రెడిట్‌లు లభిస్తాయా?**

- అవును.
- మీ ఖాతాకు మ్యాప్ చేయబడిన ప్రస్తుత ఆధార్‌లో ఎలాంటి మార్పులు ఉండవు, ఎందుకంటే మీ ఆధార్ మునుపటి సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడి ఉండగా, ఇది కొత్త ఖాతాకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌కు తరలించబడుతుంది. ఇప్పటికే లింక్ చేయబడిన ఖాతాల కోసం కస్టమర్‌లు ఎటువంటి చర్య తీసుకోవాల్సిన అవసరం లేదు.

**2. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కోసం కొత్త IIN ఏమిటి?**

- కొత్త కస్టమర్ IIN "607080"తోనే ఆన్‌బోర్డ్ అవుతారు.
- మునుపటి IIN "607053"గా ఉంటుంది.

**3. నేను BASE ద్వారా NPCIలోని నా ఖాతాకు నా ఆధార్‌ను లింక్ (సీడ్) చేయవచ్చా?**

- అవును. NPCIలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ యొక్క మీ "కొత్త ఖాతా"కి ఆధార్‌ను లింక్ చేయడానికి BASE URL https://www.npci.org.in/ ని ఉపయోగించవచ్చు లేదా మీ హోమ్ బ్రాంచ్‌ను సందర్శించవచ్చు.

**4. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుకు ఉపయోగించాల్సిన IFSCode(లు) ఏమిటి?**

- NACH ద్వారా నగదు పొందడం కోసం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ యొక్క IFSCode UBIN0CG7999 ఉపయోగించండి.

**5. నేను బ్యాంకులో పాత IFSCode ఆధారిత క్రెడిట్‌లను పొందుతానా?**

- అవును. మీరు పాత eSGB IFSCODEతో క్రెడిట్‌లను పొందవచ్చు, కానీ అది పరిమిత కాలం వరకే. మీ IFSCodeను "UBIN0CG7999"కు మార్చడానికి CBDT, PFMS, EPFO మొదలైన అవసరమైన సంస్థలను సంప్రదించాలని సలహా ఇవ్వబడుతుంది.

**6. eSGBలో నమోదు చేయబడిన నా ప్రస్తుత ECS ఆదేశాల గురించి ఏమిటి?**

- బ్యాంక్ ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో ఇప్పటికే ఉన్న అన్ని ECS ఆదేశాలు తిరిగి నమోదు చేయబడ్డాయి. ఈ ఆదేశాల కోసం మీరు ఎటువంటి అదనపు పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేదు.
- కొత్త ఆదేశాల నమోదు కోసం, APGB IFSCODE "UBIN0CG7999" మరియు కొత్త ఖాతా నంబర్ వివరాలతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో నమోదు చేసుకోవాలని సలహా ఇవ్వబడుతుంది.

**7. విలీనం తర్వాత నా నెలవారీ EMI డెబిట్‌లు కొత్త బ్యాంక్‌లో పనిచేస్తాయా?**

- అవును. మీ ఖాతా నుండి నెలవారీ EMI డెబిట్‌లు యథాతథంగా పనిచేస్తాయి. అయినప్పటికీ, APGB ఖాతా నుండి డెబిట్ చేయడానికి ఇతర బ్యాంక్‌లలో కొత్త మండేట్‌ల నమోదు కోసం, కొత్త IFSCODE "UBIN0CG7999" మరియు కొత్త ఖాతా నంబర్ వివరాలను అందించండి.
- SGB యొక్క పాత ఖాతా నంబర్ మరియు పాత IFSCODEతో కొత్త నమోదు చేసినవి పనిచేయవు.

**8. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో ECS మండేట్‌ల కోసం ఛార్జీలు ఏమిటి?**

- ఛార్జీలు/పరిమితులు APGB మార్గదర్శకాల ప్రకారం ఉంటాయి.

# 4. DEBIT CARDS/ECOM/POS

<u>సందేహాలు - సమాధానాలు</u>

1. **నా ప్రస్తుత eSGB డెబిట్ కార్డ్ పనిచేస్తుందా?**
    - అవును. మీరు అదే డెబిట్ కార్డ్‌ను ఉపయోగించి నగదు ఉపసంహరణ, బ్యాలెన్స్ విచారణ మరియు ఇతర సేవలను చేయవచ్చు.

మునుపటి సప్తగిరి గ్రామీణ బ్యాంకు ద్వారా జారీ చేయబడిన ప్రస్తుత డెబిట్ కార్డ్, దాని గడువు ముగిసే వరకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో అదే డెబిట్ కార్డ్ PIN, CVV మరియు గడువు తేదీ కొనసాగుతాయి.

2. **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో కొత్త డెబిట్ కార్డును ఎలా దరఖాస్తు చేసుకోవాలి?**
    - కొత్త ATM కస్టమర్‌ల కోసం మొదట వ్యక్తిగతీకరించని (నాన్-పర్సనలైజ్డ్) ATM కార్డ్‌లు మాత్రమే జారీ చేయబడతాయి.
    - ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు యొక్క మీ హోమ్ బ్రాంచ్‌ను సందర్శించి, కొత్త డెబిట్ కార్డు కోసం అభ్యర్థన ఫారమ్‌ను సమర్పించండి.

3. **విలీనం తర్వాత నా ATM PIN మర్చిపోతే, దానిని ఎలా రీసెట్ చేయాలి?**
    - మీరు మా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ద్వారా మీ ATM PINను సెట్ చేసుకోవచ్చు:
        - a. మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్: ప్లేస్టోర్ నుండి "APGB మనీ" మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేయండి.
        - b. ఇంటర్నెట్ బ్యాంకింగ్: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ పేజీ(https://netbanking.apgb.bank.in) ని సందర్శించండి.

    మీకు కొత్త డెబిట్ కార్డ్ అవసరమైతే ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు యొక్క మీ హోమ్ బ్రాంచ్‌ను సందర్శించి, కొత్త డెబిట్ కార్డు కోసం అభ్యర్థన ఫారమ్‌ను సమర్పించండి.

**4. నా డెబిట్ కార్డ్ పోయిన / దొంగిలించబడిన / దెబ్బతిన్న సందర్భంలో ప్రక్రియ ఏమిటి?**

మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో మీ డెబిట్ కార్డ్‌ను బ్లాక్ చేయడానికి, దయచేసి టోల్‌ఫ్రీ నంబర్ "18004256708" కు కాల్ చేయండి (లేదా)

మీ హోమ్ బ్రాంచ్‌ను సందర్శించి కార్డ్ బ్లాక్ చేయించుకోండి.

**విలీనం తర్వాత, eSGB డెబిట్ కార్డ్‌లో ఉన్న టోల్‌ఫ్రీ నంబర్లు పనిచేయవు.**

5. **ఇప్పటికి ఉన్న కార్డుతో POS లావాదేవీలు పనిచేస్తాయా?**
    - అవును. మీరు అదే డెబిట్ కార్డును ఉపయోగించి POS సేవలను నిర్వహించవచ్చు.

6. **ఇప్పటికి ఉన్న కార్డుతో ECOM లావాదేవీలు పనిచేస్తాయా?**
    - అవును. మీరు అదే డెబిట్ కార్డును ఉపయోగించి ECOM సేవలను నిర్వహించవచ్చు.

7. **నేను ఛార్జీలు లేకుండా ఇండియన్ బ్యాంక్ ATMలను ఉపయోగించవచ్చా?**
    - డెబిట్ కార్డును ఉపయోగించి నెలలో 5 లావాదేవీల వరకు ఉచిత పరిమితి అందుబాటులో ఉంటుంది. దానిని అధిగమించిన తర్వాత ఛార్జీలు వర్తిస్తాయి.

# 5. Cheque Truncation System (CTS)

<u>సందేహాలు - సమాధానాలు</u>

1. **eSGB ద్వారా ఇప్పటికే జారీ చేయబడిన చెక్‌లను రియలైజేషన్ కోసం సమర్పించవచ్చా?**

- అవును.
- పాత eSGB MICR కోడ్/పాత ఖాతా నంబర్‌తో ఇప్పటికే జారీ చేయబడిన చెక్‌లు 31.10.2025 వరకు పనిచేస్తాయి.

2. **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కోసం కొత్త MICR కోడ్ ఏమిటి?**

- కొత్త MICR కోడ్ "**520702102**".

3. **నా eSGB చెక్ బుక్‌లు పనిచేస్తాయా?**

- అవును. పాత eSGB MICR కోడ్/పాత ఖాతా నంబర్‌తో ఇప్పటికే జారీ చేయబడిన చెక్‌లు 31.10.2025 వరకు పనిచేస్తాయి.

# 6. Aadhaar Enabled Payment Services (AePS)

<u>సందేహాలు - సమాధానాలు</u>

**1. నేను BC మైక్రో ATMలలో ఆధార్ ఆధారిత లావాదేవీలు (AePS) చేయగలనా?**

- అవును. మీరు BC మైక్రో ATMలలో ఆధార్ ఆధారిత లావాదేవీలు, అంటే AePS నగదు ఉపసంహరణ, బ్యాలెన్స్ విచారణ, డిపాజిట్ మొదలైనవి నిర్వహించవచ్చు.
- కానీ,మీ బ్యాంకును ఎంచుకోండి అనే డ్రాప్‌డౌన్‌లో "ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్"ను ఎంచుకోవాలి మరియు కొత్త ఖాతా నంబర్‌ను ఎంచుకోవాలి.
- AePS లావాదేవీ మా బ్యాంకు BCలలో మరియు ఇతర బ్యాంకుల BCలలో కూడా కొత్త బ్యాంక్ "ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్" మరియు కొత్త ఖాతా నంబర్‌ను ఎంచుకున్నప్పుడు మాత్రమే ప్రారంభమవుతుంది.

**2. మన గ్రామంలో eSGB యొక్క BCలలో AePS లావాదేవీలను నిర్వహించగలమా?**

అవును. eSGB యొక్క BCలలో ఎటువంటి మార్పు లేదు మరియు అవి బ్యాంకింగ్ సేవలను అందించడానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కోసం ఇప్పటివరకు కొనసాగుతాయి.

# 7. NATIONAL ELECTRONIC FUND TRANSFER (NEFT) & REAL TIME GROSS SETTLEMENT (RTGS)

సందేహాలు - సమాధానాలు

1. **నేను కొత్త బ్యాంక్‌లో NEFT మరియు RTGS సేవలను కొనసాగించవచ్చా?**
   - అవును. మీరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నుండి సమర్థవంతమైన NEFT మరియు RTGS సేవలను ఉపయోగించవచ్చు.

2. **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ కోసం ఉపయోగించాల్సిన IFSCode(లు) ఏమిటి?**
   - NEFT/RTGS లావాదేవీల కోసం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ యొక్క IFSCode "UBIN0CG7999" ఉపయోగించండి.

3. **ఎవరైనా నా పాత SGB IFSCను ఉపయోగించి నగదు పంపితే ఏం జరుగుతుంది?**
   - eSGB IFSCను ఉపయోగించిన లావాదేవీలు తిరస్కరించబడతాయి.
   - మీరు చెల్లింపుదారులకు లేదా రెమిటర్లకు కొత్త IFSC కోడ్ UBIN0CG7999 ను ఉపయోగించి మీ ఖాతాకు NEFT/RTGS క్రెడిట్‌లను ప్రారంభించమని తెలియజేయాలని సలహా ఇవ్వబడుతుంది.

4. **ఎవరైనా కొత్త IFSCode తో నగదు పంపితే కానీ నా పాత SGB ఖాతా నంబర్‌కు పంపితే ఏం జరుగుతుంది?**
   - eSGB ఖాతా నంబర్‌ను ఉపయోగించిన లావాదేవీలు బ్యాంక్ ద్వారా పరిమిత సమయం వరకు మాత్రమే ప్రాసెస్ చేయబడతాయి.
   - మీరు చెల్లింపుదారులకు లేదా రెమిటర్లకు కొత్త IFSC కోడ్‌ను ఉపయోగించి మీ కొత్త ఖాతా నంబరుకు NEFT/RTGS క్రెడిట్‌లను ప్రారంభించమని తెలియజేయాలని సలహా ఇవ్వబడుతుంది.

5. **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో NEFT/RTGS ద్వారా నా నిధులను ఎలా బదిలీ చేయాలి?**
   - మీరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో NEFT/RTGS ద్వారా నిధులను ఈ క్రింది విధంగా బదిలీ చేయవచ్చు:
   - a. మొబైల్ బ్యాంకింగ్
     - ప్లేస్టోర్ నుండి "APGB మనీ" మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేయండి.
     - మీ కొత్త/పాత CIF నంబర్ మరియు డెబిట్ కార్డ్ (లేదా) బ్రాంచ్ టోకెన్‌తో అప్లికేషన్‌లో తిరిగి నమోదు చేసుకోండి.
     - NEFT/RTGS సౌకర్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించండి.

   b. ఇంటర్నెట్ బ్యాంకింగ్
     - "ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్" ఇంటర్నెట్ బ్యాంకింగ్ పేజీ (https://netbanking.apgb.bank.in)ని సందర్శించండి.
     - మీ కొత్త/పాత CIF నంబర్ మరియు డెబిట్ కార్డ్ (లేదా) బ్రాంచ్ టోకెన్‌తో ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో తిరిగి నమోదు చేసుకోండి.
     - NEFT/RTGS సౌకర్యాన్ని సమర్థవంతంగా ఉపయోగించండి.

   c. బ్రాంచ్ - e-SGB పేరుతో ఉన్న మీ హోమ్ బ్రాంచ్‌ను (ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌గా పిలుస్తారు) సందర్శించి, NEFT/RTGS ద్వారా నిధులను బదిలీ చేయండి.

# 8. QR CODE & SOUND BOX

1. **విలీనం తర్వాత కూడా నేను అదే QR కోడ్‌ను ఉపయోగించి కొనసాగించవచ్చా?**

**పాత కస్టమర్ వివరాలతో eSGB ఖాతా నంబర్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో కొత్త ఖాతా నంబర్‌కు మార్చబడుతుంది,**

**a. చెల్లింపు సేవా ప్లాట్‌ఫారమ్ (PSP) అప్లికేషన్‌ల (Google Business, PhonePe, BharatPe, Paytm, SBI YONO మొదలైనవి) ద్వారా QR కోడ్ రూపొందించబడినట్లయితే, మీరు ఆ వ్యాపారి వద్ద కొత్త ఖాతా వివరాలు మరియు IFSCODEను అప్‌డేట్ చేయాలని సలహా ఇవ్వబడుతుంది.**

**b. eSGB బ్యాంకు (ప్రస్తుతం APGB) ద్వారా QR కోడ్ రూపొందించబడినట్లయితే, క్రెడిట్‌లు అందుకోబడతాయి మరియు సెటిల్‌మెంట్‌లు మీ ఖాతాకు T+1 రోజుల్లో పరిమిత సమయం వరకు చేయబడతాయి. కొత్త ఖాతా నంబర్ వివరాలతో కొత్త QR కోడ్‌లతో భర్తీ చేయడానికి బ్యాంక్ శాఖను సందర్శించాలని సలహా ఇవ్వబడుతుంది.**

2. **సెటిల్‌మెంట్ సమస్యల కోసం నేను ఎవరిని సంప్రదించాలి?**

- **మీ IFSCODE మరియు ఖాతా నంబర్ వివరాలు వ్యాపారి వద్ద అప్‌డేట్ అయ్యేలా నిర్ధారించుకోండి.**
- **ఇంకా సమస్యలు కనిపిస్తే, ఏ విచారణల కోసం అయినా హోమ్ బ్రాంచ్ లేదా కస్టమర్ కేర్‌ను సంప్రదించండి.**